


1949

ఆంధ్ర సీడెడ్, నైజాములకు

చమ్రియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు వెల: ౦.౨.౦

## ★ కీలుగుఱ్ఱం ★

### * తారాగణం *

| | |
|---|---|
| విక్రమసింహ : | నాగేశ్వరరావు |
| ప్రసేనమహారాజు : | ఎ. వి. సుబ్బారావు |
| గోవిందు : | రేలంగి వెంకట్రామయ్య |
| శిల్పి : | వి. కోటేశ్వరరావు |
| జ్యోతిష్యుడు : | పుచ్చా విశ్వనాథశాస్త్రి |
| శిష్యుడు : | కె. వి. మాణిక్యారావు |
| దొంగలనాయకుడు : | లింగం సుబ్బారావు |
| దొంగలు : | ఆదిశేషయ్య |
| | రాజారెడ్డి |
| | జెంటాన్ |
| | ఆదినారాయణ |
| | మహంకాళి వెంకయ్య |
| పూజారులు : | కంచి నరసింహారావు |
| | రామమూర్తి |
| విద్యావతి తండ్రి : | రామనాథశాస్త్రి |
| మంత్రి : | దామెర సత్యనారాయణ |
| రుద్రన్న : | యం. కొండయ్య |

| | |
|---|---|
| భువనసుందరి : | అంజలీదేవి |
| కేకిని : | టి. కనకం |
| రాణి : | బాలామణి |
| విద్యావతి : | సూర్యశ్రీ |
| సుగుణ : | జూనియర్ లక్ష్మీరాజ్యం |
| అప్సరస : | అనసూయ |
| యక్షిణి : | సురభి కమలాబాయి |
| | గంగారత్నం |
| నళిని : | యం. సుబ్బులు |
| ఇంకా | |
| | కనకం |
| | విశాలక్ష్మి |
| | శమంతకమణి |
| | అంజనీబాయి |

### * టెక్నీషియన్లు *

| | |
|---|---|
| ప్రొడ్యూసరు అండ్ డైరెక్టరు : | మీర్జాపూర్ రాజావారు |
| అసిస్టెంటు డైరెక్టరు : | యం. కొండయ్య |
| సీనేరియో : | చిత్రపు నారాయణమూర్తి |
| కవి : | తాపీ ధర్మారావు |
| సంగీతము : | ఘంటశాల వెంకటేశ్వరరావు |
| ఛాయాగ్రహణము | డి. యల్. నారాయణ |
| శబ్దగ్రహణము : | వాల్కే అండ్ సూర్యనారాయణ |
| కళాదర్శకుడు : | టి. వి. యస్. శర్మ |
| సెట్టింగ్ లు : | చెంగయ్య |
| ఎడిటింగ్ : | ఆర్. యం. వేణుగోపాల్ |
| లేబరేటరీ : | బి. రుద్రప్ప |
| ప్రొడక్షన్ మేనేజర్లు : | ఆర్. వి. చిన్నారావు అండ్ లంకా శర్మ |
| స్టూడియో : | శోభనాచల |
| సౌండ్ సిస్టం : | ఆర్. సి. ఎ. |

## SYNOPSIS

# KEELUGURRAM.

A demon takes a fancy to marry a Rajah, whom she sees in a forest and lures him, in the guise of a young damsel, into wedlock. The devout Ranee receives her with all sisterly affection in the palace. Though having everything to her heart's content. the Demon Queen yearns to have her usual carrion diet and begins to make a supper of an elephant or a horse, now and then, beffling all attempts at diction of the officers of State. The first Ranee, advanced in pregnancy, takes these depredations in the stables as bad omens, and thinks of exercising the evil spirits through mantras. In order to save themselves, the Demon Queen and her maid (also a demon) plan to foist the crime on the Ranee herself. They do it so skilfully that the Rajah becoms fully convinced of the Ranee's guilt, and he orders that the Ranee should be killed in the forest. The executicners take pity on her condition and leave her in the forest, plucking out her eyes to be shown as proof to the Demon Queen. The blind Ranee gives birth to a son in the wild environment under tragic circumstances. Some chenchus give shelter to the mother and child, and the boy will be growing into a charming young man of twenty.

Meanwhile Suguna, a young daughter of another king is kidnapped by a demon and that Rajah proclaimes far and wide, that he would give the girl and his throne to him, who brings the girl back. Coverting this prize, and Engineer learns through hypnotism, etc., that the girl is in the hands of a demon beyond the seas and prepares a Magic Horse for the adventure. When the horse is ready, he finds that he lacks the hearl to risk his life on its back. So he takes the horse to the Rajah--no other than the Rajah with the Demon Queen thinking that, if the Rajah finds a hero who can ride the horse he, the engineer, can later use him as a means to get Suguna and the Kingdom alongwith her.

By now, the son of the blind Ranee, Vikram, hears of his parentage and comes to the Copital just when the Rajah holds a demonstration with the Magic Horse. Vikram, becomes the hero of the day and is made the commander of the Royal Guard. When thanked by Vikram, the engineer leaves him saying that he will see him for his thanks, when need arises. The presence of Vikram with his Magic Horse becomes a nuisance to the Demon Queen and she plans to get rid of him. Pretending to be suffering from an incurable head-ache, she sends Vikram seemingly for a peculiar medicine

from her own sister beyond the seas and gives him a letter in the Demon script wherein she requests her sister to make a supper of him (herself being averse, to human flesh)

On his way, Vikram sees a princess who is about to be brutally sacrificed as a victim to Kali by greedy mendicant Being herself a great scholar in a number of languages. this princess without the knowledge of Vikram happens to see the. Deman's letter. and substitutes another in the same script. As a result of this, the Demon sister in the guise of a yogini treats Vikram with every kindness in her enchanted palace. One day Vikram hears some music from a forbidden corner of the palace and finds there the kidnapped princess, Suguna. Vikram learns from her that the yogini is a demon and that she is bringing her up will for the sake of entertainment in song and music. Vikram suggests a plan and leans of the secret of her life and that of the Demon Queen. Vikram finds time to fly on his Magic Horse to a big banian tree and carries Suguna away killing the yogini using the bigger of the worms. Vikram also takes with him the box of eye-balls of his own mother along with the medicine to restore sight to the poor Ranee.

The Engineer who has been following the movements of Vikram with help of hypnotism, traces him to a forest and when Vikram is away from Suguna kills him and carries the girl away on the horse. Suguna, understanding the thing struggles in the sky and the engineer has to descend. They land near an old temple where Suguna stabs the engineer in self defence and hides herself inside the temple. She is taken before the Rajah of the palace for trial for murder. Here the princess, the one saved by Vikram from the mendicent, meets Suguna and both start in search of their husband during which they fall into the hands of a band of robbers alongwith the Magic Horse and box of eyes.

The blind Ranee goes with some premonition to her husband's place to see how her boy is faring, where the demon queen gets her imprisoned and orders her to be hanged in public. Meanwhile Vikram saved by a doctor, secures the help of an apsarasa, descends right on to the back of the Magic Horse, just when the robbers are about to burn it in order to coerce the girls into yielding and carries the girls away baffling the robbers. He arrives at the palace in the nick of the time to save his mother from the gallows, restores her eye sight and puts an end to the Demon Queen's activities by squeezing the other worm. Thus evil is finally destroyed.

# కీలుగుఱ్ఱం

## కథాసంగ్రహము

ఒకానొక బ్రహ్మరాక్షసి ఒక రాజును మోహించి మాయారూపంలో వివాహం చేసుకుంటుంది. రాజుగారి భార్య ఆమెను సోదరిగా భావిస్తుంది. రాక్షసి రాణికి అన్ని సౌకర్యాలున్నా తన జాతి స్వభావంవలన, రాత్రిసమయంలో రాజుగారి గుఱ్ఱాల్ని, ఏనుగుల్ని తినడం మొదలెట్టుంది. అంతేగాకుండా తనతో వచ్చిన చెలికత్తెతో ఆలోచించి నేరమంతా పెద్దభార్యమీద పడేట్టు ఏర్పాటు చేస్తుంది. కామాంధుడైన రాజు పెద్దరాణిని హత్యచేయమని ఆజ్ఞయిచ్చి అడవికి పంపుతాడు. కాని తలవరులు దాఖలాకొరకు ఆమెకళ్లుమాత్రం పెరికి రాజుగారికి చూపుతారు. గర్భవతి అయిన పెద్దరాణి అడవిలో కుమారుని కంటుంది. వారిద్దర్ని చెంచులు పోషిస్తుంటారు.

ఇది యిలావుండగా మరొక రాజకుమార్తెను, సుగుణ అనేదానిని ఒక రాక్షసి అపహరిస్తుంది. ఆమెను వెదకి తెచ్చినవారికి తనకుమార్తెను రాజ్యాన్ని యిస్తానని రాజుచాటిస్తాడు. తన మంత్రశక్తివలన ఆమెయొక్క వునికి తెలుసుకొన్న ఒక శిల్పి ఆమెవద్దకు పోవటానికి ఒక కీలుగుఱ్ఱాన్ని తయారు చేస్తాడు. కాని పోయేందుకు ధైర్యంలేదు. అందువలన గుఱ్ఱాన్ని రాక్షసి పెళ్లాడిన రాజుగారి వద్దకుపోయి బహూకరిస్తాడు.

ఇంతలో అంధురాలైన రాణికుమారుడు పెద్దవాడై విక్రముడనేపేరుతో ఆ ఆస్థానానికి వస్తాడు. యెవరూ యెక్కలేని ఆగుఱ్ఱాన్ని యెక్కి రాజుగారి ప్రశంసకు పాత్రుడై సైన్యాధిపతిగా నియమింపబడతాడు. విక్రముడి గస్తీవలన రాక్షసరాణిచర్యలు నిరోధింపబడతాయి. అతణ్ణి చంపటానికి రాక్షసరాణి తలనొప్పిగా నటించి, మందు తేవటానికిగాను తన సోదరివద్దకు పంపుతుంది; అక్కడకు చేరగానే అతణ్ణి చంపేటట్టుగా తన రాక్షస భాషలో వక చీటి వ్రాసియిస్తుంది.

విక్రముడు మార్గంలో కాళికి బలి యివ్వబడబోతున్న ఒక రాకుమారిని రక్షిస్తాడు. సర్వభాషలు తెలిసిన ఆమె ఆచీటీ చూచి అతనికి సకలమర్యాదలు చేసేట్టు జాబు మారుస్తుంది.

గమ్యస్థానం చేరిన విక్రముడు సకల మర్యాదలు పొందుతూ తలవని తలంపుగా నిర్బంధింపబడివున్న సుగుణవలన తనకు మర్యాదలు చేస్తున్న యోగిని ఒక రాక్షసని గ్రహించి ఆమె సహాయముతోనే ఆ రాక్షసినిచంపి సుగుణను తీసుకొని యెగిరిపోతాడు.

కీలుగుఱ్ఱాన్ని తయారుచేసిన శిల్పి విక్రముని వునికి తెలుసుకొని తాను యిచ్చిన బహుమతికి ప్రతిఫలంగా రాకుమారిని కోరుతాడు. విక్రముడు నిరాకరించటంవల్ల అతణ్ణి పొడిచి బలవంతంగా రాకుమారిని తీసుకొని యెగిరిపోతాడు. కాని రాకుమారి నిరోధంవలన ఒక పాడుబడ్డ దేవాలయంవద్ద దిగి ఆమెచేత చంపబడతాడు. ఖైదీగా తీసుకుపోబడిన రాకుమారి సుగుణను కలుసుకుంటుంది. ఇద్దరూ భర్తను వెదకుట కొరకు

జయలు దేరుతారు. కాని దొంగలచేతిలో చిక్కుతారు.

విక్రముడు ఒక యోగివలన రక్షింపబడి రాకుమారికలున్న స్థలానికి వస్తాడు. వారిని తనకీలుగుఱ్ఱంమీద యెక్కించుకొని, రాక్షసగాణి పలహామీద వురి తీయబడనున్న తన తల్లిని సమయానికివచ్చి రక్షిస్తాడు. తనతో తెచ్చిన తల్లి కళ్లగుడ్ల దృష్టికూడా వచ్చేట్లు చేస్తాడు.

—(···)—

## ★పాటలు ★

శోభనగిరి నిలయా దయా మయా!
వైభవోపేత వరగుణ సమేత
వీర రస కలిత విష్ణ్వంశ సంజాత
వైరి హారరంహోవ్యాఘ్ర నరశింహా ||శో||
ఆకలి పల్లివిహార శృతిసార
పాకట పురాద్వ్యంశ మందార ||శో||
పరస శోభనాచల చిత్రశాల సంఘ
రక్షణ సాధుపోషణా
ద్వైతాద్వైత నిషాద విచ్ఛేదనతాత్పర్య
నినాదయుతగాన

### భువనసుందరి

మోహాః మహో! ఆహోహో ఓహోహో!
కీరగానములు కీ! కీ!
భ్రమరగీతములు జుం! జుం!
కోకిల పాటలు కూ! కూ!
విన్నామా! యిటువిన్నామా! ||మో||
పూవు గుత్తులు కులుకుచూడు!
మల్లెపూవరుస తళుకుచూడు
మాలతీలతిక మిణుకుచూడు
కన్నామా! యిటువిన్నామా! ||మో||

### భువనసుందరి—ప్రసేన మహారాజు

తెలియ వశమా పలుక గలమా ప్రేమ మహిమను ఆహాహా!
తాకినంత నే శోకరహితమై



బ్రతుకంతా ఒక తుంటికాలములో
రంగలరాశే బంగారముగా
మార్చుగదా ముదమార్చుగదా! ||తెలి||
భావతంతువుల తీవలెల్లోలె
మేళవించి మనజీవిత వీణను
మోహన గీతము ముద్దులొలుకగా
పాడుగదా చెరలాడుగదా! ||తెలి||
మనసు మనసుతో మచ్చిక పెనుగొని
మల్లె తీగలటు అల్లిబిల్లిగా
జీవితమంతా పూవు పందిరిగా
చేయుగదా మదిహాయిగా! ||తెలి||

### కేకిని—గోవింద్

చెంపవేసినా కింపుచేసితివి వద్దదానవే చినదానా
మాకొద్దదానవే చినదానా!
కనులు విసరి నామనసులాగితివి గడుసువాడవే వన్నెకాడా
మాగట్టివాడవే అందగాడా!
కూడి ఆడుకము రమ్మంటే; నీకేలునీయవే చినదానా
యీగోల దేనికే పిలదానా!
మాటాలేదూ మంచీలేదూ నూటికేటికి వన్నెకాడా
యీపోటీ దేనికో అందగాడా!
ఆకళ్ళలోనేమి అల్లుచిల్లులు గలవో, కమ్మ కమ్మనే చినదానా
నీకు లోకువై పోతినే పిలదానా!
నీచికిలిమాటలను, నీ వెకిలిఆటలను, చూచి వోపగలేను వన్నెగాడా!
చూచి వుండగలేను అందగాడా
రమ్మా రమ్మా రమ్మా ఓ కొమ్మా ముద్దులగుమ్మా
రారమ్మా జోరుసేయకమ్మా నేనూరుకోను సుమ్మా!

### రాణిప్రభావతి

అమ్మ కావుమమ్మ మమ్మ, ఆదిశక్తి శంకరీ! ||అమ్మ||
అండజయానవీదు అండజేర్చుకోగదమ్మా
నిండుమనముతోడనిన్ను వేడుకొనుచు నుంటిచాల ||అమ్మ||
నీదు బిడ్డలెల్లరు నిల వేకమత్యనియలతోడ
పాడి పంట లెల్లగలిగి పరమశాంతితోడ మనగ ||అమ్మ||

## రాణి ప్రభావతి.

దిక్కు దెలియదేమిసేతు దేవ దేవ కావరావ ||దిక్కు||
దిక్కు నీవయనుచు నమ్మి దోసిలొగ్గి యున్నదాన ||దిక్కు||
అన్నె మెరుగ పున్నె మెరుగ అనపరాధ, నార్తినబల
ఆదరించి బ్రోవుతండ్రి, అసహాయ, అంధురాల ||దిక్కు||

## భువనసుందరి

హాయి, హు, హా! హా! హాయి!
భాగ్యము నాదేనోయీ
ప్రేమరాజ్యము నాదేనోయీ! ||భా||
ఈ చూపుల వీచులలో
లేనవ్వుల ముసుగులలో
ఆమాటల తేనెలలో.
తేలుచుండు డోలికలలో ||భా||
ఈ హృదయమే నాతోటా
ఈ చేతులే నాకోటా
ఆడినదంతా ఆటా
జీవితమంతా ఒక పాటా
హాయీ! హా! హ! హ!

## రాణి ప్రభావతి

నిదురబో నాయన్న నిదురబో నాచిన్న
నిదురబో నాయయ్య నిదురబోవయ్యా ||ని||
పెద్దలాదేశించు, పలుకు లాలకించి
పారాడరా కూన పాలబుగ్గలపాప ||ని||
నీభావిజీవితనటనారంగమునందు
అడుగులు తడబడక నటియించరాకూన ||ని||
నా ధర్మ తనయుని నీతి సంపెద పెంపు
ఆరాటముగానెంచి అవనీ వర్ధిలు తండ్రీ ||ని||



## విక్రమ—విద్యావతి

ఎంత కృపామతివే భవానీ
ఎంత దయానిధివే ||ఎంత||
కత్తి వాదరకు బలిగానుండే
కన్యకు కూర్చితి కళ్యాణమహా ||ఎంత||
ఏదోపనికై ఏగేవానికి ఈ విద్యావతి
ఈ మనోహారిణినిచ్చి నన్ను కరుణించితి వహావా
నూతనముగ ఈలేతమారుతము గీతాగానము చేయుగద
హృదయ తంతులను కదలించుటచే కలిగిన గానమొ ఏమో!
ప్రణయ దేవతుల పాడుచునుండే
సామగానమో ఏమో! సామగానమొ ఏమో!

## భువనసుందరి

[illegible]గాచి [illegible]రవలదా నాచపరంగము వేచి చూడవలదా
ఆ[illegible]ను పాడుచు అవలీల నహా రాజును పట్టితినే
కోటల[illegible]ల సాటిలేని పగ కోటను విరిటితినే ||చూ||
ఏనుగుల చిటికెలో పీనుగలచేసితి గుర్రాలను గూల్చితినే
తంత్రముపన్ని మంత్రి ఆటలకు మంత్రము కట్టితినే ||చూ||
తెగువను జూపిన తెంపరి బంటును ఎగురవేసితినిగా
ఆశలు తీరగలోనిరాజనుచు ఆటకట్టైదనహా ||చూ||

## రాణి ప్రభావతి

మము బ్రోవవే మాతా
తులసీ జగదంబా...... ||మ||
కలగి పోయెనామనసు
బాధలతోడా

దేవీ ఈ విచారములకు
అంతమె లేదా!...... ||మ||
దీక్షతో మహాకార్యము పూనినవాడే
ఒక్కడే కుమారుడే
తల్లినైన తండ్రినైన భారము నీదె
దేవీ దేవీ...... ||మ||

### విక్రమ—సుగుణ

కాదుసుమా కల కాదుసుమా
అమృతపానమును అమరగానమును
గగన యానమును కల్గినట్లుగా
గాలిని తేలుచు సోలిపోవుటిది......... ||కా||
ప్రేమలు పూచే సీమలలోపల
వలపులుపారే సెలయేరులలో
తేటిపాటలను తేలియాడుటిది......... ||కాదు||
కన్నెతార కలకల గానముతో
వెన్నెల చేరుల ఉయ్యాలలో
ఉత్సాహముతో ఊగుచుండుటిది......... ||కాదు||
పూలవాసనల గాలి తెరలలో
వలపు చీకటుల వన్నెకాంతిలో
దోబూచులాడుటిది......... ||కాదు||

### దొంగల పాట

మన కాళిశక్తికీ మముగన్న తల్లికీ
మొక్కులను చెల్లింప రండోయి!
భద్రకాళికి సాటిలేదోయి......... ||మన||
దోపిడి చేయంగ దోవలేదో భంగ
కష్టాలు పారంగ కన్నతల్లి కాచె......... ||మన||
బ్రహ్మయిన, విష్ణుయిన, పరమేశుడైయైన
భద్రకాళికి మొక్కి బ్రతుకుతుంటారూ!
కావలుండేవాళ్ళ కళ్ళు మైకము కప్పి
కటిక చీకటిమాకు కళ్ళిచ్చి నడిపించు......... ||మన||
ఏటలే ఏళాము ఎనుబోతులిచ్చాము
రంగైన కుంభాలరాశి పోశాము



ఆరగించో తల్లి నోరారా యీవేళ
మారెత్తు పారగా మమ్మ దీవించు ||మన||

### రు ద్రి న్న

గాలికన్నా తేలికనా పదా బిరానా
సరికనక జగానా
హే! హే యని ఒక ఆమడగా పదా బిరానా
సరసరసర బండిడేగవుగా లేచివిగా ||గాలి||
గంటలు మోగా శాగాపోగా నిన్నే కన్నానే
మదినిన్నే గన్నానే
గల్ గల్ గల్ గల్ గంటలు మోగింగా
చిరుగంటలు మోగింగా
వేగంగాపోవే శరవేగంగాపోవే ||గాలి||
శరవేగంగా పోవే!

### శిష్యుడు

ఎవరుచేసిన కర్మ వారనుభవించక
ఎవరికైనను తప్పదన్న
ఏనాడో నీతీరో ఎవరు చెప్పగలరు అను
భవించుట నిక్కమన్న
రాముడంతటివాడు రమణి సీతనుబాసి
పామరునివలె ఏడ్చెనన్న పామరునివలె ఏడ్చెనన్న ||ఎ||
ఆనాటి పాండవులు ఆకులలములు మేసి
అడవిపాలై పోయిరన్నా అడవిపాలై పోయిరన్నా!
కడుపు పగిలేటట్లు కుడుములు నే తింటే కడుపారులకెట్లుబ్బు
రన్న కడుపారుల కెట్లుబ్బురన్న!
కడివెడు తీర్థం కడుగార సేతాంగ
కళ్ళెర్ర మీకెందుకన్నా కళ్ళెర్ర మీకెందుకన్నా!
నా వళ్ళు బరువుకు నే నేడ్వవలెగాని ఒరులెందు కేడ్వ
గోరన్న ఒరులెందుకేడ్వగోరన్న
పూనిక రాజవంశమున పుట్టినకన్య
పదారువత్సరాలైనను లేనిదానిని
నిరామయజీవిత నష్టభావలన్ జ్ఞానము కల్గదాని
నొక కార్తిక పౌర్ణిమ నర్ధరాత్రిలో
నీ నవచంద్రహాసమున నెవడు భక్తిబలీయు జాలునో
వానికి కామితార్థము లపారగ నిచ్చెద నేను కాళికిన్

## అతిత్వరలో రానున్న

### మహత్తర పౌరాణిక జానపదచిత్రం




*Sole Distributors :*

# CHAMRIA TALKIE DISTRIBUTORS

Madras, Vijayavada, Secunderabad, Guntakal,
Madura & Bombay.